క్లుప్తంగా

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: సెర్ప్ ఉద్యోగులు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నూతన పేస్కేల్ చేస్తూ సీఎం కేసీఆర్ ఉత్తరువ్ల జారీ చేయడంతో నియోజకవర్గ సెర్ప్ ఉద్యోగులు సంబరాలు జరిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎంలు సాయిలు, వెంకటస్వామి, ఇందిర, రాములు, లక్ష్మి నారాయణ, భాస్కర్, సీసీలు సాయిలు, యాదయ్య, రాజు, స్వామి, రాజు, దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ వేడుకలు



పెద్దశంకరంపేట(మెదక్): శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవిర్భావ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, ఎస్‌ఐ బాల్‌రాజులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శిశుమందిరాలు దేశభక్తి, క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించి వారిలో దేశభక్తిని పెంపొందిస్తున్నాయన్నారు. పెద్దశంకరంపేటలో 1980లో శిశుమందిరం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు దాదిగారి గంగాధర్, సభ్యులు రవివర్మ, సంగమేశ్వర్, జైహింద్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు కృష్ణమూర్తి, సీతారామరావు, సతీష్‌గౌడ్, ప్రభాకర్, గాండ్ల సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.12 లక్షలు



పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, కౌన్సిలర్లు, తదితరులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని పాండచెరువు కట్టపై ఉన్న రామచంద్రస్వామి ఆలయంవద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ నిధుల నుంచి రూ.12లక్షలు మంజూరయ్యాయి. గురువారం ఆలయంలో జరిగిన కల్యాణ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ జితేందర్‌గౌడ్ ఆ వివరాలు వెల్లడించారు. పూజా కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రపు శోభ, గజవాడ నాగరాజు, బొర్ర అనిల్‌కుమార్, నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, చింతల యాదగిరి, సరాపు శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

తండాకు తాగు నీరు బంద్



మిషన్ భగీరథ పైపును కోసివేసిన దృశ్యం

అల్లాదుర్గం(మెదక్): వ్యవసాయ చేనులోకి లీకేజీ నీరు వస్తున్నాయని ఆగ్రహంతో మిషన్ భగీరథ పైపునే కోసేశారు. దీంతో రెండు రోజులుగా గిరిజన తండాకు తాగు నీరు బంద్ అయింది. ఈసంఘటన మండలంలోని గొల్లకుంట తండాలో చోటు చేసుకుంది. మిషన్ భగీరథ పైపులైన్ తన భూమి నుంచి వేయడం ,లీకేజీతో నీరు చేనులో నిండుతుందని నడిమి తండాకు చెందిన వ్యక్తి తాగు నీటి పైపును కోసివేసినట్లు గిరిజనులు పేర్కొన్నారు. రెండు రోజులుగా తాగు నీరు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై సర్పంచ్, కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి తాగు నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.

నేడు దొంతిలో ఆత్మీయ సమ్మేళనం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి దొంతిలోని జీవన్ దివ్య ఫంక్షన్‌హాల్‌లో నేడు (శుక్రవారం) ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు రమణగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి హరీశ్‌రావుతో పాటు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, తదితరులు హాజరవుతారని చెప్పారు.



చాకరిమెట్లలో భక్తజనం



పెద్దశంకరంపేటలో...



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న చైర్మన్ బాలాగౌడ్



ర్యాలమడుగులో సీతారాముల కల్యాణం



నర్సాపూర్: రామాలయంలో..

వైభవం.. రాములోరి కల్యాణం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లిలో సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ అభయ సీతారామాలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులు దేవతామూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించారు. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం వద్ద జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పైడి శ్రీధర్‌గుప్త అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్‌రెడ్డి, నర్సాపూర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ రాజునాయక్, ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్త, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా, మండల కోఆప్షన్ సభ్యులు మన్సూర్, హైమద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సాపూర్: శ్రీరామనవమిని పురస్కరించుకుని గురువారం నర్సాపూర్‌లోని రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేట కోదండరామస్వామి ఆలయం, చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి వద్ద నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద, చండిలోని చండికాంబ ఆలయంతో పాటు కొంతన్‌పల్లి పలు గ్రామాల్లో సీతారామ కల్యాణోత్సవాన్ని పూజారులు వైభవంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం చేపట్టిన దాత దశరథ్‌రెడ్డిని ఈసందర్భంగా పలువురు భక్తులు



కౌడిపల్లి: సీతారామచంద్రస్వామి కల్యాణం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులు

సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు గోపి, ఈఓ సార శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, బాలమణి, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

కొల్చారం(నర్సాపూర్): శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలవ్యాప్తంగా ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి ఒడి బియ్యం సమర్పించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

అల్లాదుర్గంలో...

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని చిల్వేర, ముస్లాపూర్, బహిరన్‌దిబ్బ, గడిపెద్దాపూర్, అల్లాదుర్గం గ్రామాలలో సీతారాముల కల్యాణం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అల్లాదుర్గం వెంకటేశ్వర స్వామి దేవాలయం, ముస్లాపూర్, చిల్వేర రామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

ఏడుపాయలలో...

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణం రమణీయంగా జరిగింది. పాపన్నపేటలోని దొరవారిగడిలో గల వెంకటేశ్వర ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహించారు. ఆచారం ప్రకారం ఏడుపాయల పాలక వర్గ చైర్మన్ బాలాగౌడ్ సీతా రాములకు పట్టు వస్త్రాలు తీసుకొచ్చి, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. మల్లంపేట, లక్ష్మీనగర్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి.

రేగోడ్‌లో...

రేగోడ్(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో సీతారాముల కల్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు, భక్తులు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు కిషన్, విఠల్ మహరాజ్, సర్పంచ్ నర్సింహులు, ఎంపీటీసీ నర్సింహులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్‌లు శ్యాంరావ్ కులకర్ణి, రాధాకిషన్, సుభాశ్ పాల్గొన్నారు.

పెద్దశంకరంపేటలో...

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

చాకరిమెట్లలో ఎమ్మెల్యే పూజలు

శివ్వంపేట(నర్సాపూర్): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గురువారం రాత్రి దర్శించుకున్నారు. జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈఓ సార శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మెదక్, హవేళిఘణాపూర్ మండలాల్లో

మెదక్ రూరల్: మెదక్ మండల పరిధిలోని మాచవరం, ర్యాలమడుగు, శివాయిపల్లి, మగ్దూంపూర్, హవేళిఘణాపూర్ మండలం కూచన్‌పల్లి తదితర గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ సుభాష్‌రెడ్డి, ఎంపీపీలు యమునజయరాంరెడ్డి, శేరి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలవ్యాప్తంగా శ్రీ రామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. వెల్దుర్తిలో హిందూవాహిని ఆధ్వర్యంలో రాముడి చిత్రపటంతో భారీ శోభాయాత్ర నిర్వహించారు. దారి పొడవునా యువకులు రాములోరికి జేజేలు పలికారు.

నర్సాపూర్ రూరల్: మండలవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాంపూర్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మనోహరాబాద్‌లో....

మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం, మనోహరాబాద్ రామాలయం, కూచారంలో సీతారామాలయం, ముప్పిరెడ్డిపల్లి, వెంకటాపూర్ అగ్రహారం, జీడిపల్లిలో హనుమాన్ దేవాలయం వద్ద సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి దంపతులు, జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత, ఎంపీపీ పురం నవనీతరవి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలోని రామాలయంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం కనుల పండువగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని గీతామందిరం, నర్సాపూర్ చౌరస్తాలోని రామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

నిజాంపేటలో

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవం హనుమాన్ సేవాసమితి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు రామ్మోహన్ శర్మ, కాంగ్రెస్ నాయకులు లింగంగౌడ్, పంజామహేందర్, మారుతి, రామచంద్ర గౌడ్ పాల్గొన్నారు.

నార్సింగిలో

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. నార్సింగిలోని రామాలయంలో జరిగిన సీతారామచంద్రుల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. కల్యాణాన్ని భక్తులతోపాటు ఎంపీపీ చిందం సబిత, సర్పంచ్ అశోక్, ఇతర ప్రజాప్రతినిధులు వీక్షించారు.

బొడ్మట్‌పల్లిలో ర్యాలీ

టేక్మాల్(మెదక్): అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దేవాలయాల్లో చందనం పెట్టించి పూజలు నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ నృత్యాలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని రాందాస్ గూడ గ్రామంలోని రాములవారి ఆలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదరెడ్డి, సర్పంచ్ అంకం యాదగిరి, మండల మహిళా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మీనాప్రసన్న, సొసైటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొడ్మట్‌పల్లిలో ర్యాలీ



కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం వద్ద..



వెల్దుర్తి: శోభాయాత్రలో భక్తులు



తూప్రాన్‌లో..



నిజాంపేటలో..



పూజలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

కల్యాణంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు

చేగుంట(తూప్రాన్): చేగుంటలోని హనుమాన్ దేవాలయంతోపాటు అనేక ఆలయాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో ఎమ్మెల్యే రఘుందన్‌రావు పాల్గొన్నారు. భూమలింగం గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ధ్యక్షులు వెంగళ్‌రావు, మాజీ సర్పంచ్‌లు రఘువీర్, బాల్‌చందర్, బీజేపీ నాయకులు భూపాల్, గోవింద్, గణేష్, నర్సింలు, సాయి ప్రసాద్, నిర్వాహకులు నగేష్ పాల్గొన్నారు.

నేత్రపర్వంగా సీతారాముల కల్యాణం

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేటలోని శ్రీఅనంత పద్మనాభస్వామి గుట్టపై శ్రీసీతారాముల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. లోకకల్యాణార్థం హోమం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు జ్ఞానేశ్వర్ మహరాజ్, మాజీ సర్పంచ్ రామకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో శ్రీసీతారామాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. మాజీ ఏఎంసీ చైర్మన్ పోతరాజ్ రమణ దంపతులు కల్యాణోత్సవం నిర్వహించగా, డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. అలాగే గజగట్లపల్లి, ఎస్.కొండాపూర్, జంగరాయి, వెంకట్రావుపల్లి, టీ.మాందాపూర్, రుద్రారం, చందంపేట, ధరిపల్లి, మిర్జాపల్లి, శేరిపల్లి గ్రామాలలో సీతారాములు కల్యాణం వైభవంగా నిర్వహించారు.



చిన్నశంకరంపేట: మిర్జాపల్లిలో

మనఇంట పెళ్లిలా సీతారాముల కల్యాణం



రామాయంపేట: పూజలో ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి దంపతులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): రామాయంపేటలోని కల్యాణ రామచంద్రస్వామి ఆలయంలో కొలువైన స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. సీతారాముల కల్యాణోత్సవ సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇంకా అవసరమైతే అదనంగా నిధులు ఇవ్వడానికి సిద్ధమని ప్రకటించారు. శ్రీరామనవమి పండుగను అందరూ జరుపుకుంటారని, రాములవారి పెళ్లిని తమ ఇంటి పెళ్లిలా భావిస్తారన్నారు. శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలని, రామాయణ, మహాభారత ఇతిహాసాలు ఎన్నో మంచి విషయాలు తెలియజేశాయన్నారు. కొందరు వాటికి వక్రభాష్యాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆలయ పరిసరాలు భక్తులకు అనువుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షలు కేటాయించడంపై ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రపు కొండల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రామకిష్టయ్య, ఆలయ కమిటీ కార్యదర్శి పటేరి రవీందర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ ఏర్పాటుతోనే గ్రామాల అభివృద్ధి

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నశంకరంపేట మండలంలోని కామారం గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించిన మహిళా భవనాన్ని, సీసీ కెమెరాల కంట్రోల్ రూంను ప్రారంభించారు. అలాగే రూ.10 లక్షలతో మాజీ ఎమ్మెల్యే ముత్యంరెడ్డి జనరల్ ఫంక్షన్ హాల్, రూ.5 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఆర్థిక చేయుతనిచ్చేందుకు మహిళ సంఘాల ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సాగునీరు అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. శంకరంపేట కాలువ పనులు కూడా పూర్తిదశకు వచ్చాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పట్లోరి మాధవి, సర్పంచ్ పూలపల్లి యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ ఆర్.అంజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లకోష్మరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, నాయకులు కుమార్‌గౌడ్, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కామారంలో మహిళా భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


నిత్యావసర సరుకుల అందజేత



స్వామి కుటుంబానికి దుస్తులు అందజేస్తున్న నాగభూషణం

చేగుంట(తూప్రాన్): మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో బాధిత కుటుంబాలకు ఎంపీటీసీ భాగ్యమ్మనాగభూషణం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇటీవల బావిలోపడి మృతి చెందిన స్వామి, ప్రవీణ్ కుటుంబాలకు బియ్యం, నిత్యావసరాలు, పూరిగుడిసె దగ్ధమై నిరాశ్రయులైన స్వామి కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఈద స్వామి, శేఖర్, నర్సింలు, వంశీ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పురాతన గెస్ట్‌హౌస్ నేలమట్టం



రామాయంపేట(మెదక్): 130 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన అతిథి గృహం గురువారం నేలమట్టమైంది. గతంలో రామాయంపేటలో అతిథి గృహం నిర్మించగా.. దీనిని రోడ్డు భవనాల శాఖకు కేటాయించారు. ఎంతో మంది ముఖ్యమంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఈ అతిథి గృహంలో సేదతీరారు. భవనం పూర్తిగా శిథిలమవడంతో మున్సిపల్ అధికారులు జేసీబీతో కూల్చివేయించారు. ఈస్థలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మించనున్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటలో జెడ్పీటీసీ పబ్బ మహేష్‌గుప్తా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్, పోచగౌడ్, కొండల్, గౌరీశంకర్, లక్ష్మీనర్సయ్య, శ్రీనివాస్, నాగరాజు, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: ఎమ్మెల్యే చిలుములమదన్‌రెడ్డి జన్మదిన వేడుకలను చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ఎమ్మెల్యేను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



శివ్వంపేట: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదు

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ రూరల్: ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పనులు చేయడం సరికాదని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రజాప్రతినిధుల తీరుపై మండిపడ్డారు. గురువారం హవేళిఘణాపూర్‌లో జరిగిన శ్రీరామ నవమి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే స్థానిక యువకుల వినతి మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాల మైదానంలో చేపట్టిన అదనపు నిర్మాణాల వల్ల ఆటలాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు యువకులు తెలియజేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు సమాచారం ఇవ్వకుండా నిర్మాణాలు ఎలా చేపడతారని, ఇలా ఎలా వ్యవహరిస్తే ఎలా అని మండిపడ్డారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని యువకులకు హామీ ఇచ్చారు.



పాఠశాల మైదానంలో జరుగుతున్న పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

హనుమాన్ దేవాలయం వద్ద నూతన బోరు

నిజాంపేట(మెదక్): శ్రీరామనవమి పురస్కరించుకొని నిజాంపేటలోని హనుమాన్ దేవాలయం వద్ద ఎంపీటీసీ నిధులతో నూతన బోరు తవ్వకం పనులను ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్ధరాములు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆదేశానుసారం హనుమాన్ దేవాలయం వద్ద నూతన బోరు తవ్వకం పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మి నర్సింహులు, ఉప సర్పంచ్ బాబు, వార్డు సభ్యులు మావురం రాజు, ఆముద రాజు, బీఆర్ఎస్ నాయకులు వై.వెంకటేశం, చీకోటి వెంకటేశం, జిపి స్వామి, సిద్ధరామిరెడ్డి, సుధాకర్, లక్ష్మణ్, బాబు, రంజిత్ గౌడ్, శేఖర్, శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నూతన బోరు ప్రారంభోత్సవంలో నేతలు